

యుద్ధ క్షేత్రంలో ఓడిపోయి చంపబడితే, మనం నిత్య మహిమ మరియు మోక్షాన్ని పొందుతాము.
- ఝాన్సీ లక్ష్మీ భాయ్


# జనస్వరం
అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 11 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 20-09-2020 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## చిట్టివలస జ్యూట్ మిల్లు సమస్యకు పరిష్కారం దిశగా పోరాటం చేయాలని జనసేన నాయకుడు సందీప్ పంచకర్ల వద్దకు తెచ్చిన కార్మికులు



భీమిలి ( జనస్వరం ) : చిట్టివలస జ్యూట్ మిల్లు సమస్యలను జనసేన పార్టీ దృష్టికి తీసుకొచ్చిన కార్మికులు. భీమిలి జనసేన పార్టీ కార్యాలయంలో కార్మికుల సమస్యలపై రెండు గంటల సుదీర్ఘ సమావేశం అనంతరం, కార్మికులు చేసే పోరాటానికి అండగా ఉంటాం అని వారికి నాయ్యం జరిగే వరకు పోరాడతామని తెలిపాను. చిట్టివలస జ్యూట్ మిల్లు బకాయిల చెల్లింపునకు ఉద్దేశించి చర్చలు కార్మిక నేతలతో మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్, కలెక్టర్ వినయ్ చంద్, ఇతర అధికారులతో కలసి సమావేశ చర్చలు సాగి విఫలం అయ్యాయి. ( వివరాలు 3 లో )

## తర్లీపేటలో జనసైనికుల సహకారంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయించిన టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్



టెక్కలి ( జనస్వరం ) : కోటబొమ్మలి మండలం తర్లీపేట పంచాయతి నారాయణపురం గ్రామంలో ఇటీవల జనసేన అదినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా టెక్కలి జనసేన పార్టీ ఇంచార్జి కణితి కిరణ్ గారు పర్యటన లో గ్రామస్థులు త్రాగు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన జనసేన కణితి కిరణ్ మండల అధికారులకు సమస్య విన్నవించినా లాభంలేక పోయిందని తానే స్పందించి వెంటనే రెండు వారాల్లో మీ సమస్య తీరుస్తామని మాట ఇచ్చిన ( వివరాలు 3 లో )

# మన నుడి - మన నది

## జాతీయ స్థాయి పర్యావరణ శాస్త్రవేత్తలతో జనసేన బృందం వెబినార్




న్యూస్ ( జనస్వరం ) జాతీయ నదులు కార్యక్రమాల్లో భాగంగా జలబిరాదరి సెప్టెంబర్ 14న "నదుల పరిరక్షణ, పునరుద్ధరణ" అనే అంశంపై "మననుడి-మననది" కోసం ప్రత్యేక వెబినార్ నిర్వహించారు. జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ప్రముఖ పర్యావరణవేత్త శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు ఈ జూమ్(ఆన్లైన్) మీటింగ్ జరిపారు. జనసేనపార్టీ లో సామజిక స్పృహ పర్యావరణ పరిరక్షణ మీద పనిచేయు వందలాది ప్రతినిధులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. సమావేశంలో ప్రముఖులు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన జలపురుషుడు సంరక్షకులు శ్రీ డా. రాజేంద్రసింగ్ గారు, ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పరంజపే గారు, సహజ పట్టణాలకు రూపకర్త మరియు ప్రముఖ సైంటిస్ట్ ప్రొఫెసర్ విక్రంసోనీ గారు, ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్త ప్రొఫెసర్ శ్రీనివాసన్ వడ్డబగల్కర్ గారు.కేంద్ర మాజీ కార్యదర్శి సామజిక స్పృహ కలిగిన ప్రముఖ పర్యావరణ మరియు మానవవనరుల ఉద్యమకారులు శ్రీ ఈ ఏ యస్ శర్మ గారు, జల సాధనసమితి ( వివరాలు 4 లో )

## లింగాల మునేటి వంతెన మీద ఉన్న పైప్ లైన్లను బిగించి వత్సవాయి మండల పరిధిలోని గ్రామాలకు త్వరతిగతిన మంచినీరు అందించాలి : బాడిశ మురళి కృష్ణ




జగ్గయ్యపేట ( జనస్వరం ) : కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం లింగాల గ్రామం మునేటి వంతెనను మరియు వంతెన మీద పగిలిపోయిన మంచి నీళ్ళ పైపులైన్ల ను జనసేన పార్టీ నాయకులు సందర్శించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాన కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకు కూడా లింగాల మునేటి వంతెన దిగువగా ఉండటం వలన వంతెన మీదకు నీరు ప్రవహిస్తుండటంతో వంతెన గుండా వెళ్తున్న నీళ్ల పైపులు దెబ్బతినడంతో మండలంలోని వత్సవాయి, లింగాల, చిట్టేలా, సింగారాం, మక్కపేట, బీమవరం, గంగవల్లి పోచారం, వేములవర్వ, ఇలా పలు గ్రామాల ప్రజలకు మంచినీటి కొరత ఏర్పడటం వలన ప్రజలు మంచినీళ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఇలా నెల రోజుల ( వివరాలు 4 లో )

## ప్రజాసేవే జనసేన లక్ష్యం — నెల్లూరు లో 3 ఆక్సిజన్ సిలెండర్లు పంపిణీ




నెల్లూరు ( జనస్వరం ) : ప్రజలకు సేవ చేయడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో కోవిడ్ కేంద్రాలలో ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న జయ భారత్ ట్రస్ట్ హాస్పిటల్ లోని కరోనా రోగుల కోసం మూడు ఆక్సిజన్ సిలిండర్ లను అందజేశారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఆకలి ఉంటుందో, ఎక్కడ ప్రజలకు సమస్య ఉంటుందో, అక్కడ జనసేన పార్టీ ప్రత్యక్షం అవుతుందని అన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో 700కు పైగా ఆక్సిజన్ సిలిండర్లను, నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 30 సిలిండర్లను అందచేసాం అని ఆయన తెలియచేసారు. జయభారత్ హస్పిటల్ డా. గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలద్వారాజనసేననాయకులుఅందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు.

## విశాఖపట్నంలో టీమ్ JCF ఆధ్వర్యంలో తమ స్వంత నిధులతో రోడ్ల మరమ్మత్తులు చేసిన జనసైనికులు



విశాఖపట్నం ( జనస్వరం ) : గత, ఇపుడు ఉన్న ప్రభుత్వాలు విశాఖపట్నంలో ఉన్న రోడ్లను పట్టించుకున్న పాపాన లేదు అని స్థానికులు అంటున్నారు. ఇక్కడ ఉన్న రోడ్లకు సరైన స్థితి లేదు కానీ రాజధాని నిర్మిస్తాం అనడం హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు. వివరాల్లోకి వెళ్తే ఎన్నో సంవత్సరాలుగా మరమత్తులకు నోచుకోని సింధియా – గాజువాక ప్రధాన కూడలి లో అత్యంత ప్రమాదకరమైన గుంతలను తలపించే రహదారి ఉంది. ఇక్కడ వాహనదారులు కూడా ప్రమాదలకు గురవ్వడం చాలానే జరిగాయి. పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఈ విషయం జనసేన టీమ్ JCF సభ్యులకు తెలియగానే తమ స్వంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేశారు. టీమ్ JCF వారు మల్కాపురం పోలీసుస్టేషన్ ఎదురుగా మరమత్తులు చెయ్యడం జరిగింది. ఏ కష్టం వచ్చినా జనసైనికులు ముందు ఉంటారని మరోసారి జనసైనికులు నిరూపించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మనోహర్, మహీంద్ర, పరమేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేస్తాం శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారు



అనంతపురం ( జనస్వరం ) : పెనుకొండ నియోజకవర్గం నుండి 100 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీ నుంచి సాధారణంగా ఆహ్వానించినటువంటి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారు జనసేన పార్టీ (PAC) సభ్యులు, మరియు ఆకుల ఉమేష్ రాయలసీమ సమన్వయకర్త, పెనుకొండ నియోజకవర్గం నాయకులు కుమార్ గోరంట్ల మండలం నాయకులు సురేష్, వెంకటేష్ సోమందేపల్లి మండల నాయకులు మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దలు శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్దలు శ్రీ మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ లోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియచేస్తూ కార్యకర్తలు కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్టీలోకి వచ్చి చేరిన ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి అండగా ఉండి పవన్ కళ్యాణ్ గారికి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా ఉండాలని అని అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర ఎంత?

## కుల నిర్మూలన – సమాజం బాధ్యత...

## రాజకీయ ప్రక్షాళన - యువత బాధ్యత...



### సంపాదకీయం

భరతుడు పుట్టిన దేశం భారతదేశం అని సగర్వంగా తలెత్తుకు చెప్పుకుంటాం. అలాంటి భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు, భిన్నత్వంలో ఏకత్వానికి పుట్టినిల్లు.. వందేళ్ల బ్రిటిష్ సామ్రాజ్యం నుంచి స్వాతంత్రం పొంది అంచెలెంచలుగా అభివృద్ధి పథంలో ప్రగతి సాధిస్తుంది. భారతదేశం అత్యంత ప్రజాస్వామిక దేశం. భారత రాజ్యాంగం విలువలకు తిలోదకాలిచ్చి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలే తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది... అలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ వ్యవస్థ అనేది నానాటికీ దిగజారుతోందనీ అంటే అతిశయోక్తి కాదు. ప్రజలకు ఏమి కావాలి, వారి సంక్షేమానికి కృషి చేయాలి అనే ఆలోచన నాయకుల్లో కొరవడిందని చెప్పవచ్చు.. రాజకీయ వైకుంఠ పాలిలో రాజకీయ నాయకులు పాములుగా మారి ప్రజలను అయోమయానికి గురి చేస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారు. ఉచితపథకాల అమలు అంటూ ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి, వాటిని అమలుచేయడంలో మాత్రం అలసత్వం వహిస్తున్నారు.. అంతే కాకుండా ప్రజాసమస్యలపై కనీస అవగాహన లేకుండా పథకాలు పెట్టి ఒక రకంగా చెప్పాలంటే ప్రజలను సోమరి పోతులను చేస్తున్నారు.. ఎన్నికల వేళ ఓటుకి నోటు అంటూ ఓటర్లకి డబ్బు, మద్యం ఆశ చూపి ఓట్ల రాజకీయం చేస్తున్న సంగతి తెలిసిందే.. కానీ ఇక్కడే ఓటర్లు చైతన్యవంతంగా ఉన్నారా లేదా అనేది తెలిసిపోతుంది. ఎందుకంటే ఎన్నికల ముందు వారు ఖర్చుపెట్టిన సొమ్ము తిరిగి వారి దగ్గర నుంచే వసూలు చేస్తున్నారు అనే విషయాన్ని గ్రహించలేక పోతున్నారు.

గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు ప్రజలు కూడా అవినీతి రాజకీయ నాయకులను నమ్ముతున్నారు.. సీట్ల కోసం చేస్తున్న రాజకీయ వ్యవస్థ లో కులం, మతం, వర్గం అంటూ విభజించు – పాలించు అనే నినాదంతో రాజకీయం చేస్తున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి తమ వర్గం, తమ రాజకీయ భవిష్యత్తు కోసం పెనుగులాడుతున్నారు.. రాజకీయం అనేది కొన్ని కుటుంబాల సొత్తు అన్నట్లు అయిపోయింది, కొత్త వారు వచ్చిన వారిపై తమకు ఉన్న అంగ బలం, అర్థ బలంతో కుట్రలు, కుతంత్రాలు పన్ని నిలువునా వ్యవస్థను నాశనం చేస్తున్నారు... వ్యవస్థను నాశనం చేస్తున్న ఇలాంటి రాజకీయ వ్యవస్థ లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అది కేవలం యువత వల్ల మాత్రమే సాధ్యం.. రాజకీయాల్లో యువ నాయకత్వం సామర్ధ్యాలు వినియోగించాలి.. ఓటుకు నోటుపై యువత పోరాటం చేయడమే కాకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలను చైతన్య వంతులుగా చేయాలి.. ఎన్నికల వేళ స్వచ్ఛందంగా యువత తమ బాధ్యతగా భావించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. స్వార్థం కోసం కొన్ని తరాల భవిష్యత్తు ను ప్రశ్నార్థకం చేస్తున్న రాజకీయ నాయకులను నిగ్గు తీసి ప్రశ్నించాలి.

కూటి కోసం కోటి విద్యలు అంటారు. కూటి కొరకే పుట్టిందే కులం. భారతీయ వ్యవస్థలో కులం ఆధిపత్యం ఉంది అని చెప్పనవసరం లేదు ఎందుకంటే వేదాల కాలం నుంచే కుల భావన ఉంది అని పురాణాలు చెబుతున్నాయి. బ్రిటిష్ కాలంలో, తర్వాత స్వాతంత్రానంతరం కూడా ప్రత్యక్షంగానో పరోక్షంగానో రాజకీయాలను కులాలు శాసిస్తున్నాయి అని చెప్పవచ్చు. అలాగే తెలుగు నేలపై కులాల ప్రస్తావన లేకుండా రాజకీయ అంశాలను విశ్లేషించే పరిస్థితి లేదు అంటే అతిశయోక్తి కాదేమో. ఏది అయినా అవసరానికి మించి వ్యవస్థలో ఉంది అంటే అది తెచ్చిపెట్టే వినాశనాలు చాలానే ఉంటాయి. కొంతమంది రాజకీయ నాయకులు తమ రాజకీయ భవిష్యత్తు కోసం లేక స్వార్థం కోసం కులాల కుంపటిలోకి ప్రజలని తీసేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర పుటల్లో రెండు కులాల ఆధిపత్యం ఉంది అది నేటికీ కొనసాగుతోందనీ జగమెరిగిన సత్యం. రాజకీయం మాట్లాడే అర్హత తమకే ఉన్నట్లు ఆధిపత్యం చేస్తూ, అధికారం అనేది వారి సొత్తు మాత్రమే అన్నట్లు ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటూ వారు అధికారంలో ఉన్నపుడు వీరిని వీరు అధికారంలో ఉన్నపుడు వారిని ఇబ్బంది పెట్టడమే పరమావధిగా నేటి రాజకీయ సంస్కృతి ఉంది అంటే కుల వ్యవస్థ అనేది ఎంతలా రాజకీయాలను ప్రభావితం చేస్తుందోతెలుస్తోంది.ఆకులం వారు అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఆ కులపు అధికారులకు ప్రాధాన్యం ఇవ్వడం , ఈ కులం వారు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ యంత్రాంగంను మార్చి తమకు అనుకూలంగా ఉండే అధికారులను మార్చడం, పథకాల అమలులో కూడా పేర్లు మార్చుకుంటూ తమ కుటుంబం పేర్లు పెట్టుకుంటూ తాము చేసాము అంటూ ప్రగల్భాలు పలుకుతూ ప్రజల్లో మేమే చేసాము అని నిరూపించడానికి ప్రయత్నాలు చేస్తారు.. రాజకీయంగా ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనే అవకాశం లేక అధికారంలోకి రాగానే ప్రతి పక్షంలో ఉన్న నాయకులపై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించమడం.. అరెస్టులు చేయించడం ఉదాహరణకు అమరావతి రాజధాని రైతుల విషయాన్ని చూసినట్లు అయితే గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఒక సామాజిక వర్గం యొక్క ప్రభావం ఎక్కువగా ఉంది అని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం రాజధానిని మారుస్తూ ఉత్తర్వులు జారీచేసింది .. అంటే ఇక్కడ ఒక వర్గం మీద కక్ష సాధించడానికి ప్రజలను బలి చేశారు.. రేపు ఈ వర్గం అధికారంలోకి వచ్చాక ఈ వర్గం మీద కక్ష సాధించడానికి మళ్లీ ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగా చేస్తూ ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించకుండ ఒకరి పై ఒకరు బహిరంగంగా సాధింపు రాజకీయాలు చేస్తున్నారు.. ఈ రాజకీయ చదరంగంలో ప్రజలు ఓడుతున్నారు. కులాల ప్రాతిపదికన రాజకీయం చేస్తున్న నాయకులు గెలిస్తున్నారు. ఇది మనం గ్రహించాల్సిన విషయం. ఒక వ్యవస్థ ఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెందాలి అంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకారం అందిస్తేనే సాధ్యం అవుతుంది. ప్రజల్లో చైతన్యం రాజకీయ పరిజ్ఞానం అవసరం.. తప్పు చేసిన రాజకీయ నాయకులను నిగ్గు తీసి ప్రశ్నించే ధైర్యం ప్రజల్లో ఉండాలి అప్పుడు మాత్రమే దశాబ్దాలుగా పేరుకుపోయిన కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో నాశనం చేయవచ్చు. కులం చూసి ఓటు వేసే సంస్కృతి మారాలి అప్పుడు మాత్రమే నాయకుల్లో కూడా బాధ్యత అనేది కలుగుతుంది. ఏ వ్యవస్థలో అయినా ఉండాల్సినంత స్వాతంత్రం ఉంటేనే అభివృద్ధి, మంచి ఫలాలు కలుగుతాయి. ఎక్కువ స్వాతంత్రం ఉన్నా సమాజం తప్పు ద్రోవ పడుతుంది. అలా అని నిరంకుశ నియంతలా ఉన్నా తిరుగుబాటుకు దారి తీస్తుంది..

విభిన్న జాతులు, విభిన్న మతాల కలయికలో జాతి, మత సంఘర్షణలతో పాటు, బ్రిటిష్ వారి నిరంకుశ పాలన చవి చూసినప్పటికీ తన లౌకిక, ప్రజాస్వామ్య లక్షణాలను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తూ ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మన భారతదేశం. స్వాతంత్రానంతరం సామాజిక, రాజకీయ రంగాలలో ఎన్నో రకాల ఒడిదుడుకులు, మార్పులను గమనించవచ్చు. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థని పరిశీలించినట్లయితే నానాటికి అవినీతి, కుల, మత, వర్గ పక్షపాతం పెరిగిపోతుంది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కలింకితులు కానీ నాయకులు, పాలకులు ఉన్నారా? అంటే లేరు అనే చెప్పాలి. ఒకవేళ ఎక్కడో ఒకరిద్దరు ఉన్న ఓట్ల రాజకీయం, నోట్ల రాజకీయంగా మారడంతో నీతి, నిజాయితీ, నిబద్ధత, ఆశయాలతో, ప్రజాసేవకు అంకితమైన వారికి నిలువనీడ లేకుండా పోతుంది. అవినీతి, అక్రమాలు చేసిన వారు మాత్రం రాజ్యాలు ఏలుతున్నారు. ఎన్నికలప్పుడు జనాకర్షక పథకాలు చెప్పి, ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఏవేవో కారణాలు చెప్తూ ప్రజలను మభ్య పెడుతున్నారు. రాజకీయ నాయకుడు మాత్రం వారి పార్టీ వారికి, బంధు ప్రీతిలకు సంపదను దోచి పెడుతున్నారు. దీని కోసమా? నాటి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు, త్యాగాలు చేసింది. కాదు నీతికి, నిజాయితీకి పట్టం కట్టకపోతే భావితరాల భవిష్యత్తు అంధకారమే అని అని గ్రహించాలి. ఎవరో వస్తారు? ఏదో చేస్తారు? అని అని ఎదురు చూడకుండా ఆనాటి మహనీయుల పోరాటాలను, త్యాగ ఫలితాలను పుణికి పుచ్చుకొని భ్రష్టు పట్టిన రాజకీయ వ్యవస్థను పారద్రోలడానికి యువత నడుం బిగించాలి.

“ఎముకలు కుళ్ళిన, వయసు మళ్ళిన సోమరులారా! చావండి! నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రా రండి” అంటూ శ్రీ శ్రీ గారు మహాప్రస్థానంలో నిలదీస్తారు. సామాజిక బాధ్యత కన్నా వ్యక్తిగత బాధ్యత ఎంతో అవసరం. చిన్నాభిన్నం అవుతున్న వ్యవస్థలను, దేశ భవిష్యత్తును దూరదృష్టితో ఆలోచించి అనుభవజ్ఞులైన మేధావుల సలహాలు, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగి ఉన్న నాయకులతో అసలు సిసలైన వ్యవస్థలను మనమే నిర్మించుకోవాలి. అప్పుడే మనదేశంలో నిజమైన ప్రజాస్వామ్యం మొదలవుతుంది. కదలి రా నేస్తం నీ బాధ్యత గా, కుల మతాలకతీతంగా వైషమ్యాల గోడలు కూల్చి వేస్తూ, అవినీతి సామ్రాజ్యం బీటలు వాడేలా కదం తొక్కుతూ కదలిరా నేస్తం. కరిగిపోతున్న కొన్ని తరాల భవిష్యత్తు కోసం, అంతరించిపోతున్న పోరాట స్ఫూర్తి కోసం, దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న ఎందరో మహనీయులు త్యాగ నిరతి నీ గుర్తిస్తూ, వారి వీరత్వాన్ని పుణికి పుచ్చుకొని వారిలో ఒక్కడిగా నిలబడి మానవత్వ విలువల సాక్షిగా భరతమాత ముద్దుబిడ్డగా ఋణం తీర్చుకుందాం కదలి రా నేస్తం..

రాజకీయ రాక్షసులను ఎదిరించలేరు
ఎదిరించే వాడిని బెదిరిస్తారు...
అవినీతిని అధిపతులను చేస్తుంటే
ఇదేమిటని ప్రశ్నించలేరు...
ప్రశ్నించే వాడిని హింసిస్తారు
కులమని మతమని మత్తెక్కిస్తుంటే
ఆ మత్తులో మునుగుతారు...
కలపాలని వచ్చిన వాడిని అవమానిస్తారు
మానవ విలువలను అమ్ముతుంటే
నిలబడి సంబరంగా చూస్తారు...
విలువలను కాపాడే వాడిని పట్టించుకోరు
అవినీతి నాయకులను గెలిపిస్తారు...
నిజాయితీ గల వాడిని ఘోరంగా ఓడిస్తారు
సమాజంలో మార్పు కావాలంటారు...
మార్పు కోసం పోరాడే వాడిని రాకుండా చేస్తారు
ఇలాగైతే మన పిల్లలకు బంగారు భవిష్యత్తు
ఇవ్వగలమా ???

కొద్దిగా ఆలోచించండి ప్రజలార మెరుగైన సమాజం భావితరాల భవిష్యత్తు కోసం గెలుపు మన బాధ్యత...

By
బలగ జ్యోతి
ట్విట్టర్ ఐడి : @jyothi6535

### ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయించిన టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్

( మొదటి పేజీ తరువాయి )

సందర్భంగా ఈ రోజు తన జనసేన ఎన్ ఆర్ ఐ మిత్రుడు లాలం ప్రసాద్, తన మేనమామల సహాయంతో హాండ్ బోర్ వేయించడం జరిగింది. ఈ సహాయం చేసి తమ ఊరి దాహార్తిని తీర్చిన జనసేన శ్రేణులకు గ్రామస్తులు ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గ నాయకులు నర్సిపురం శేఖర్, రాంప్రసాద్, కోటబొమ్మాళి జడ్పీటీసీ అభ్యర్థి పాగోటి అనిల్, ఎంపీటీసీ అభ్యర్థి పల్లి కోటి, చీపుర్లపాడు ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీపతి, సుధీర్, బగాది క్రాంతి, బర్ల చిన్న, కల్కి యాదవ్, బమ్మిడి శ్రీకాంత్, మరియు గ్రామ జనసైనికులు అంగ అప్పన్న,చిరంజీవి,జానకిరామ్,గిరిపాల్గొన్నారు.

### చిట్టివలస జ్యూట్ మిల్లు సమస్యకు పరిష్కారం దిశగా పోరాటం చేయాలని జనసేన నాయకుడు సందీప్ పంచకర్ల వద్దకు తెచ్చిన కార్మికులు

( మొదటి పేజీ తరువాయి )

గత ఏడాది జూలైలో యాజమాన్యం, కార్మికుల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఈ ఏడాది జూలై లోపు పూర్తి బకాయిలు చెల్లించాలి. అది జరగకపోవడంతో జరిగిన చర్చల్లో కొందరు ఆవేశంగా మాట్లాడారు. జ్యూట్ మిల్లులోని యంత్రాల్ని తీసుకెళ్లి విక్రయించి కొంతడబ్బు తెచ్చుకోగలమని యాజమాన్యం చెప్పడంతో కొందరు నేతలు వ్యతిరేకించారు. ప్రాథమికంగా రూ. 4 కోట్లు చెల్లించాకే తీసుకెళ్ళాలని కొందరు, కనీసం సగం డబ్బు చెల్లించి తీసుకెళ్లాలని మరికొంతమంది డిమాండ్ చేశారు. పాల్గొన్న నాలుగు సంఘాల్లో మూడు సంఘాలు యంత్రాలు తరలించేందెకు ప్రాథమికంగా అంగీకరించాయి. మిగిలిన INTUC సంఘం వ్యతిరేకించడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. చివరగా డిసెంబర్ లోపు మొత్తం బకాయిలు చెల్లించేందుకు హామీ ఇచ్చారు. ఈ సమస్యను సందీప్ పంచకర్ల దృష్టికి తీసుకొచ్చారు.

## వరుసగా 4 రోజులపాటు భవన నిర్మాణ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రైల్వే కోడూరు వీర మహిళ శ్రీమతి షేక్ హాలిమా బీ గారు



రైల్వేకోడూరు ( జనస్వరం ) : జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో కడప జిల్లా రైల్వేకోడూరు పట్టణంలోని జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న సుమారు 60 మంది భవన నిర్మాణ కార్మికులకు వరుసగా 4 రోజులపాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన రైల్వే కోడూరు వీర మహిళ శ్రీమతి షేక్ హాలిమా బీ గారు. హాలీమా గారు మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా సుమారుగా రిజిస్టర్డ్ భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వారికి సంబంధించిన నిధులని ప్రభుత్వం ప్రక్కదారి పట్టిస్తోంది అని, మొదట ఇసుక కొరత, ఆ తరువాత కోవిడ్ 19 వచ్చాయి అని, ఫలితంగా ఉపాధి కరువైంది అని ఇలాంటి పరిస్థితిలో నిర్మాణ రంగ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దక్కిన సాయం శూన్యం అని, భవన నిర్మాణ కార్మికుల బాగోగులని చేసుకోవాల్సి ఉండగా, అందుకు భిన్నంగా భవన నిర్మాణ కార్మికులకి సంబంధించిన 450 కోట్ల సంక్షేమ నిధులని రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది అని ఆమె తెలిపారు. ఇలా చేయటం రాజ్యాంగ విరుద్ధం అవుతుంది అని, కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని అన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో భవన నిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని నా దృష్టికి రావడంతో వారికి తగిన సహాయం చేశాను అని అన్నారు.

## మాజీ ఎంపీ హర్షకుమార్ ఏళ్ల తరబడి దళిత జాతిని మోసం చేస్తున్నారని జనసేన నాయకుల తీవ్ర విమర్శలు



రాజమండ్రి ( జనస్వరం ) : పదవుల కోసం, అధికారం కోసం దళిత జాతిని వాడుకుంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ ఏళ్ల తరబడి దళిత జాతిని మోసం చేస్తున్నారని జనసేన పార్టీ ఎస్సీ విభాగం నేతలు తీవ్ర విమర్శలు చేశారు. జనసేన పార్టీ పైన, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పైన అర్థరహితమైన, నిరాధారమైన ఆరోపణలు చేయడం ద్వారా హర్ష కుమార్ తన నైజాన్ని మరోసారి బయట పెట్టుకున్నాడని వారు దుయ్యబట్టారు. ముమ్మిడివరం జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. పదేళ్లపాటు అమలాపురం ఎంపీగా అధికారాన్ని చెలాయించిన హర్ష కుమార్ అటు దళితులకు గాని, ఇటు ప్రజలకు గానీ చేసిందేమీ లేదని వారు విమర్శించారు. అంతర్వేది ఘటన పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హిందువుల యొక్క మనోభావాలు దెబ్బ తినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దోషుల్ని శిక్షించాలని డిమాండ్ చేశారు అన్నారు. ఈ ఘటనను కొంతమంది రాజకీయ లబ్ది కోసం వాడుకుంటున్నారని మతాలను, కులాల్ని రెచ్చగొట్టే విధంగా మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యానించడం సరికాదని ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన ఎస్సీ సెల్ విభాగం నాయకుడు తాళ్లూరి ప్రసాద్ ఆరోపించారు. మాజీ ఎంపీ హర్షకుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసమే జనసేన వంటి పార్టీకి కులాన్ని ఆపాదించడం దారుణమన్నారు.

## సీతానగరం కొత్త బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి : సీతానగరం జనసైనికులు



విజయనగరం ( జనస్వరం ) : ఈరోజు సీతానగరం బ్రిడ్జిపై మండల మరియు నియోజకవర్గం జనసేన పార్టీ తరపున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివశంకర్ మాట్లాడుతూ మన సీతానగరం బ్రిడ్జి 1936లో బ్రిటిష్ వారు నిర్మించారు ఇప్పటికి దాదాపు 84 సంవత్సరాలు అవుతుంది. అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారు దాదాపు కోటి 35 లక్షలు మొన్న మరమ్మత్తులకు ఖర్చు చేశారు. అయినా ఫలితం సూన్యం. లోపం ఎవరిది అధికారులదా లేకపోతే స్థానిక నాయకులదా లేకపోతే కాంట్రాక్టర్లదా మీరే చెప్పండి. మొన్న ఖర్చు చేసిన మొత్తం డబ్బులకు తగిన వివరణ ఇవ్వాలని అలాగే నూతన బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే జనసేన నాయకులు బాబు పాలూరి గారు మాట్లాడుతూ నిత్యం రెండు వేలుకు పై చిలుకు వాహనాలు తిరిగాడే ఈ అంతర్రాష్ట్ర రహదారికి ఎన్ని సార్లు తాత్కాలిక మరమ్మత్తులు చేసి, కాలయాపన చేస్తారు. ఈ ప్రభుత్వానికి వాహనదారుల కష్టాలు పట్టవా? ప్రాణ నష్టం జరిగితే గాని ప్రభుత్వం కదలిరాదా? గత టీడిపి ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణానికి కేవలం శంకుస్థాపన, నిధులు మంజూరు చేసేసి చేతులు దులిపేసుకుంటే, ఇప్పటి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా పేపర్ లో ప్రకటనలు తప్ప ఇంకేం కనిపించడంలేదు అని పేర్కొన్నారు. అలాగే పార్వతీపురం నాయకులు మాట్లాడుతూ దాదాపు కోటి 35 లక్షలు రూపాయలు పెట్టి మరమ్మత్తులు చేసి గౌరవనీయులైన MLA శ్రీ అలజంగి జోగారావు గారు మాట్లాడుతూ 20 సంవత్సరాలు ఈ బ్రిడ్జి చూడక్కర్లేదు అన్నారు ఓపెన్ చేసిన 2 నెలలకే గుంతలు ఏర్పడ్డాయి అంటే లోపం ఎవరిది కాంట్రాక్టర్ది ఆ..? లేకపోతే అధికారులదా..? అని డిమాండ్ చేశారు ఇంకా ఎంత కాలం ఈ శిథిలావస్థకి చేరుకున్న బ్రిడ్జినే తిప్పి తిప్పి మరమత్తులు చేసి చేతులు దులిపేసుకుంటారు. బ్రిడ్జి ప్రక్కన తాత్కాలికంగా నిర్మించిన మట్టి రోడ్డు ఇదివరకే చిన్నపాటి నీటి యద్దడికే కొట్టుకుపోయింది. ఈ సమస్య కేవలం సీతానగరం మండలంది మాత్రమే కాదు, చుట్టు పక్కల ప్రాంతాలది మరియు మన పొరుగు రాష్ట్రాల సమస్య కూడా. అంచేత ప్రభుత్వ అధికారులు వెంటనే కొత్త బ్రిడ్జి నిర్మాణం పైన రానున్న అక్టోబర్ 1వ తారీకులోగా అధికారిక ప్రకటన ఇచ్చి, ఎంత కాలంలో నిర్మిస్తారో కాలవ్యవధిని కూడా ప్రకటించాలని మా జనసేన పార్టీ – సీతానగరం విభాగం తరపున డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బ్రిడ్జిపై వాహనాలు రాకపోకలు ఆపివేసి అక్కడే మహా ధర్నా కార్యక్రమం చేపడతాం అని అన్నారు.

## ప్రకటించిన మద్దతు ధరకు ధ్యాన్యంను రైతుల వద్ద వెంటనే కొనుగోలు చేయాలంటూ జనసేన, బీజేపీ సంయుక్త ధర్నా




నెల్లూరు ( జనస్వరం ) : గత 15 రోజులుగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు ప్రజా ప్రతినిధులు కలెక్టర్ గారు గిట్టుబాటు ధర 15600 అని ప్రకటనలు చేస్తున్నారు గాని 6000 నుంచి 8000 రూపాయలు కూడా వారికి అందట్లేదు. మిల్లర్లు దళారులు రైతులను మోసం చేస్తున్నారు 8 వేల రూపాయల లోపు రైతుల వద్ద కొని బిల్లింగ్ మరియు అమ్మకాలు 15000 చేస్తున్నారు. గవర్నమెంట్ ఆడిట్ చేసి 15 వేల రూపాయలు రైతులకు అదేవిధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతుల నేరుగా వెళ్లి ప్రశ్నించగా సరైన సమాధానం దొరకటం లేదు. నిన్నటి రోజున రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తాళం వేసి తమ ఆవేశాన్ని ఆగ్రహాన్ని వ్యక్తం పరిచారు. రాబోయే రోజుల్లో రైతులు ప్రభుత్వంపై ప్రతిఘటించే రోజు వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి రైతులకు మద్దతు ధరకు ధాన్యం కొనే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలి. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు మరియు కౌలుదార్లకు నష్టపరిహారం అందించే విధంగా సహాయక చర్యలు చేపట్టాలి అని జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నాము అని జనసేన నాయకుడు కిషోర్ తెలియజేసారు. జనసేన పార్టీ నుంచి గునుకుల కిషోర్, డాక్టర్ అజయ్, శ్రీకాంత్, చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, సుల్తాన్ భాష, బోనుబోయిన ప్రసాద్, షాజహాన్ సాయి తేజ జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి గారు సురేష్ రెడ్డి గారు మిడతల రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో అక్రమంగా తరలిస్తున్న యూరియా బస్తాలను అడ్డుకున్న జనసేన నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం వ్యవసాయ సొసైటీ లో రైతులకు ఇవ్వవలసిన యూరియ బస్తాలను అక్రమంగా నిన్న 60 బస్తాలను ఒకే రైతుకు ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా ఆ రైతు కేవలం ఫోన్ కాల్ ద్వారా ఇస్తూ తరలించిన అధికారులను ఈరోజు ఆళ్ళగడ్డ జనసేన నాయకుడు మైలేరి మల్లయ్య మరియు సిరివెళ్ల జనసేన నాయకులూ పసుల నరేంద్ర బావికడి గుర్రపు సొసైటీ అధికారులను కలసి అక్రమంగా తరలించిన యూరియ బస్తాలను తిరిగి తెప్పించడం జరిగింది . రైతుకు యూరియ బస్తాలను అందేలా అధికారులను చర్యలు తీసుకోవాలని మైలేరి మల్లయ్య డిమాండ్ చేసారు.

## మననుడి - మననది ( వెబినార్ )

( మొదటి పేజీ తరువాయి )

అధ్యక్షులు మరియు నల్గొండజి ల్లాలో సొంతభూమి 70 ఎకరాలులో అడవిని సృష్టించడమే కాకుండా పరిసర ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ కొరకు అటవీ ప్రాంతంగా మార్చిన శ్రీ దూసర్ల సత్యనారాయణ గారు, ప్రముఖ పత్రికా సంపాదికులు రచయిత 'మననుడి-మననది' రూపకర్తలలో ఒకరైన శ్రీ ఎం వి ఆర్ శాస్త్రి గార్లు పాల్గొన్నారు.

నదులు, సహజ జలాశయాలు ఎలా ఏర్పడతాయి? అనే అంశంపై ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త ప్రొఫెసర్ విజయ్ పరంజపే గారు మాట్లాడుతూ.. పుట్టిన ప్రాంతం నుండి సముద్రంలో కలిసే వరకూ ప్రవహిస్తేనే దాన్ని "నది" అంటారు. అలా ప్రవహిస్తేనే అది ఆరోగ్యంగా ఉంటుంది మనకి మిగతా జీవరాశులకు ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఉదాహరణకు కృష్ణా, గోదావరి నదుల నీటి ప్రవాహం మధ్యలోనే ఆగి పోతుంది దాని ఉపనదుల నీరు కొంత మాత్రమే సముద్రంలో కలుస్తుంది ఈ నదులు జీవనదుల స్థాయిని కోల్పోయి మృత నదులుగా పరిగణిస్తారు.. కృష్ణా నది భౌగోళిక పరిస్థితి గురించి ప్రముఖ జియాలజిస్ట్ ప్రొఫెసర్ వడబగల్కర్ శ్రీనివాసన్ గారు మాట్లాడుతూ కృష్ణా నది భూగర్భ పరిస్థితి కోస్తా తప్ప రాతి పొరలతో నిండి ఉండడం వల్ల నీరు భూమిలోకి త్వరగా ఇంకదని, అలాగే ఇసుక (జరీబు) భూములపై వ్యవసాయం చేసే రైతులు నీటి పొదుపుగా వాడాలి లేకుంటే నదిలో నీరు ఇంకిపోయి నది చచ్చి పోతుంది, భూగర్భ జలాలను పొదుపుగా వాడాలి అని లేకుంటే నదులు ఎండిపోతాయి అన్నారు. అలాగే ఎక్కువ తీరప్రాంతం ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రభుత్వం చాలా జాగర్తలు వహించాలి, పొరపాటున పరిమితి మించి భూగర్భ జలాలను తోడేస్తే సముద్ర జలాలు చొచ్చుకొని వస్తాయి మొత్తం వ్యవసాయంతో పాటు తాగునీటి కొరత ఏర్పడి మనుషులతో పాటు పశువులు, పక్షులు, జంతువులకూ నష్టం వాటిల్లుతుంది.

ఇసుక నది యొక్క అంతర్భాగం దాని పరిరక్షణ ఆవశ్యకతపై సహజ పట్టణాల రూపకర్త, ప్రముఖ శాస్త్రవేత్త, పర్యావరణ పరిరక్షకుడు ప్రొఫెసర్ విక్రమ్ సోనీ గారు మాట్లాడుతూ వరదలు వర్షాలు వచ్చినప్పుడు ఎక్కువ నీరు నది ఇసుకలో నిలువ ఉంచుకుంటుంది ఆనీరే ప్రవాహం తగ్గినప్పుడు తీసుకొని ప్రవాహం కొనసాగిస్తుంది. ఈ ఇసుక తున్నెలలో ఉన్నది స్వచ్ఛమైన నీరు దానిని కాలుష్యం బారినుండి కాపాడాలన్నారు. నదుల పరిరక్షణకు మనకున్న చట్టాలు వాటి అమలుకు ఉన్న అవరోధాలు అనే అంశంపై మాజీ కేంద్ర కార్యదర్శి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీ ఈ ఏ యస్ శర్మ గారు మాట్లాడుతూ "మన నుడి మన నది" ఒక మంచి సామాజిక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం. ఒక రాజకీయ పార్టీ ఇటువంటిది చెయ్యడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.. బహుశా దేశంలో ఇదే ప్రథమం అని జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ గారిని, పాల్గొన్న వందలాది మంది యువతని అభినందిస్తూ రాజ్యాంగంలో ఆర్టికల్ 48 ఎ, పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు మెరుగుపరచడం రాష్ట్ర బాధ్యత అని. అదేవిధంగా ఆర్టికల్ 51A (జి), సహజ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు మెరుగుపరచడం భారతదేశంలోని ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేసేరు. సహజ నదులు జలాశయాలు నాశనం అవ్వడానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు బాధ్యత వహించాలి అన్నారు. అడవులకు నదికి ఉన్న అనుబంధం గురించి జలసాధన సమితి అధ్యక్షుడు మరియు తనకున్న 70 ఏకరాల పొలంలో ఒక అడవినే సృష్టించిన పర్యావరణ రక్షకుడు శ్రీ దూసర్ల సత్యనారాయణ మాట్లాడుతూ "దూడని చూస్తే ఒక ఆవు పొదుగు నుండి పాలు ఎలా వస్తాయో చెట్లను చూస్తే మేఘాలు అలానే వర్షిస్తాయి" అన్న మాటల్లో ఆయన నిష్కల్మమైన మనస్సుని చూడొచ్చు..

ప్రముఖ పత్రికా సంపాదకులు, రచయత, చరిత్రకారుడు. "మన నుడి మన నది" రూపకర్తల్లో ఒకరైన శ్రీ ఎమ్ వి ఆర్ శాస్త్రి గారు మొత్తం కార్యక్రమాన్ని వీక్షించి అభినందనలు తెలిపారు. బొలిశెట్టి సత్యనారాయణ గారు వందన సమర్పణ చేస్తూ వక్తలందరితో పాటు జలనిరాదరి తరపున వెబినార్ నిర్వహించిన పర్యావరణ ప్రేమికులు శ్రీ వినోద్ బోధంకర్, శ్రీ నరేంద్ర చుగ్ గార్లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎప్పుడూ కేరింతలతో హడావుడి చేసే 300మంది జనసైనికులు వీర మహిళలు ఈరోజు 3 గంటలకు పైగా శ్రద్ధగా విన్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫేస్ బుక్, యూట్యూబ్ లింక్ పనిచేయని కారణంగా కార్యక్రమాన్ని వీక్షించ లేకపోయిన వేలాది పర్యావరణ ప్రేమికుల కోసం ఈ కార్యక్రమం పూర్తి పాఠం అందరికీ పంపుతామన్నరు.

## అక్రమంగా హిందు దేవాలయాలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి.. జనసేన పార్టీ ఈమని కిషోర్ కుమార్



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జగ్గయ్యపేట నియోజకవర్గ, వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో గత రాత్రి తాళాలు ధ్వంసం చేసి ఆలయంలోకి ప్రవేశించి పవిత్రమైన నందీశ్వరుని విగ్రహాన్ని సంబంధించి ఈరోజు జనసేన బీజేపీ కలిసి పగలగొట్టటం జరిగింది. ఈ ఘటనకి సంబంధించి ఈరోజు జనసేన బీజేపీ కలిసి దేవాలయాన్ని సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా రాష్ట్రంలో జరుగుతున్న హిందూ దేవాలయాలపై దాడులు తాజాగా జరుగుతున్న నేపథ్యంలో తాజాగా జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి మండలం మక్కపేట గ్రామం లో ఈ విధమైనటువంటి దాడులను జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది అని తెలిపారు.

## 100 మంది రైతు కూలీలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన తాడేపల్లిగూడెం జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టిశ్రీను గారు



తాడేపల్లిగూడెం ( జనస్వరం ) : విజయనగరం జిల్లాబొబ్బిలిలో ఈరోజు 100మందిరైతుకూలీలకి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఉభయ గోదావరి జిల్లాల సంయుక్త పార్లమెంటరీ కమిటీ సభ్యులు, తాడేపల్లిగూడెం జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీను గారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సేవలు చేశామని, అలాగే కరోనా బాధితులకి అండగా దాదాపుగా 640+ ఆక్సిజన్ సిలెండర్లను రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు ఇచ్చామని గుర్తు చేశారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా తమ వంతు సహాయం చేశామని అన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో బండారు శ్రీనివాస్ సమక్షంలో జనసేనలో చేరిన అంబేద్కర్ యూత్ సభ్యులు...



కొత్తపేట ( జనస్వరం ) : ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు 30 మంది కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వాడపాలెంలోని బండారు నివాసం వద్ద వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ యువతతోనే మార్పు సాధ్యమని నమ్మే నాయకుడు పవన్ కళ్యాణ్ అని, మార్పు కోసం జరిగే మహా ప్రయాణంలో మనమంతా భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి కొత్త రక్తం రావాల్సిన సమయం ఇదేనని, పార్టీ కోసం పాటుపడాలని అన్నారు. ఈ తరుణంలో ఇంత మంది యువకులతో కూడిన బృందం పార్టీలోకి చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

## వత్సవాయి మండల పరిధిలోని గ్రామాలకు త్వరతిగతిన మంచినీరు అందించాలి

( మొదటి పేజీ తరువాయి )

కాలం నుండి మంచినీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదనిఅంతేకాకుండాఇదికరోనా సమయం కావున పక్క ఇళ్లల్లో ఉంటున్న వారిని కూడా గుక్కెడు మంచినీళ్లు అడిగే పరిస్థితి కూడా లేకపోవడంతో ఆ గ్రామాల ప్రజలు మంచినీరు దొరకక అల్లాడిపోతున్నారు కావున తక్షణమే అధికారులు స్పందించి త్వరతిగతిన పైప్లైన్ లు బిగించి మండలంలోని మంచినీటి కొరత ఏర్పడిన గ్రామాలన్నిటికి నీరు అందించాలని అదేవిధంగా మునేటి వంతెనను కూడా ఎత్తుగా నిర్మించాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి రేగండ్ల వెంకటరామయ్య, నండ్రు రాము, అంబాజి గోపి, భూషణం, ఉపేంద్ర, రాంబాబు, చెన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశ గా జనసేన పార్టీ : వినుత కోట

శ్రీకాళహస్తి ( జనస్వరం ) : శ్రీకాళహస్తి నియోజకవర్గం అత్తూరు గ్రామాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోట, జిల్లా నాయకులు శ్రీ కోటా చంద్రబాబు గారు సందర్శించడం జరిగింది. గ్రామంలో పర్యటించి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామస్థులు పలు సమస్యలను తెలియజేశారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తాను అని హామీ ఇచ్చారు.

1. ప్రధానంగా త్రాగు నీరు లేక తీవ్ర ఎబ్బందులు పడుతున్నామని వాపోయారు.
2. వీధి దీపాలు( స్ట్రీట్ లైట్స్) లేక రాత్రి వేళల్లో గ్రామంలో బయట రావాలన్నా ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు.
3. గ్రామం కి వెళ్ళే ప్రధాన రహదారి అతలాకుతలం గా గుంతలమయం ఇయ్యిందని వాపోయారు.
4. అనేక మంది ప్రజలకు ఇళ్ళ స్థలాలు, రైతు భరోసా ఆసరా పథకాలు ప్రభుత్వం అందించలేదని తెలియజేశారు.
5. చదువుకున్న అనేకమంది యువత ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు.

## 12 కుటుంబాల త్రాగునీటికి పరిష్కారం కల్పించిన వీరవల్లిపాలెం జనసైనికులు



రాజమండ్రి ( జనస్వరం ) : తూర్పుగోదావరి జిల్లా వీరవల్లిపాలెం ముద్దనవారి వీధిలో మంచి నీటి కుళాయి లేకపోవడం వల్ల త్రాగునీరు దొరక్క ఎంతో కాలంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆ వీధిలో నివసించే ప్రజలతో పాటు ఆ దివ్యాంగురాలు కూడా తమకు మంచినీటి వసతి కల్పించాలని అధికారుల చుట్టూ తిరిగారు. ఈ సమస్య జనసైనికుల దృష్టికి రావడంతో పరిష్కారానికి వారు ముందుకొచ్చారు, ఆ వీధిలో చేతిపంపును ఏర్పాటు చేశారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### భవవ విర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

ఓ వైపు ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనులు తగ్గిపోయాయి... కరోనా రావడంతో ఉన్న కాస్త ఉపాధి కూడా పోయిందని తీవ్ర ఆవేదనలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆ కష్ట జీవులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తోంది. ఆ కార్మిక వర్గం సంక్షేమం కోసమే ఉన్న నిధి నుంచి రూ.450 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం తన అవసరాలకు వాడుకొంటోంది. కరోనా విపత్తు వచ్చినప్పటి నుంచి నిర్మాణాలు నిలిచిపోయాయి. గత అయిదు నెలల నుంచి ఉపాధికి దూరమై కుటుంబం గడవటమే కష్టంగా మారింది అని భవన నిర్మాణ కార్మికులు జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. వారికి ఇలాంటి కష్టాలు వచ్చినప్పుడు ఆదుకొనేందుకే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి ఉంది. చిన్నపాటి ఇంటి నిర్మాణం నుంచి భారీ నిర్మాణం వరకూ ఏది మొదలుపెట్టినా తప్పనిసరిగా నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధికి సెస్ చెల్లిస్తారు. ఆ మొత్తం కార్మికుల కోసమే ఉపయోగించాలి. గతేడాది ఇసుకను అందుబాటులో ఉంచకుండా కార్మికులను రోడ్డునపడేశారు. కొందరు కార్మికులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మా అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు విశాఖపట్నంలో లాంగ్ మార్చ్ నిర్వహించి భవన నిర్మాణ కార్మికుల కష్టాలను అందరికీ తెలియచేసి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపారు. అలాగే ఆ కార్మికుల కోసం శ్రీ పవన్ కల్యాణ్ గారి పిలుపు మేరకు జనసేన నాయకులు, శ్రేణులు శ్రీమతి డొక్కా సీతమ్మగారి పేరుతో ఆహార శిబిరాలు నిర్వహించారు. కరోనాతో నిర్మాణరంగం మొత్తంగా నిలిచిపోయింది. ఇలాంటి స్థితిలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధులను తన అవసరాలకు మళ్లించుకొనేందుకు కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ద్వారా మెమో జారీ చేయించి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు పంపిస్తున్నారు. అక్కడి నుంచి ప్రభుత్వం తన అవసరాలకు వాడుకొంటుంది. కార్మికులను వదిలి తన అవసరాలకు నిధులను పక్కదోవ పట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో రిజిస్టర్ అయిన 22 లక్షల మంది కార్మికులను అన్యాయం చేస్తున్నారు.

#### కార్మికుల క్లయిమ్స్ ఎందుకు నిలిపివేశారు?

భవన నిర్మాణ కార్మికుల నుంచి జనసేన పార్టీకి విజ్ఞాపన అందింది. గత యేడాది కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి క్లయిమ్స్ పరిష్కరించకుండా నిలుపుదల చేశారని... క్లయిమ్స్ మొత్తాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్మికుల కుటుంబాలకు వివాహ కానుక, ప్రసూతి కానుక, ప్రమాదవశాత్తు గాయపడితే మూడు నెలల భృతి చెల్లింపు, మరణిస్తే ఇవ్వాల్సిన పరిహారాలను ఇవ్వాల్సి ఉంది. గతేడాది కాలంగా వాటిని నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు మా దృష్టికి వచ్చింది. ఎందుకు నిలిపివేయాల్సి వచ్చిందో ప్రభుత్వం కార్మికులకు సమాధానం చెప్పాలి. వారికి చెల్లింపులు ఆపేసి ఆ నిధిని పక్కదోవ పట్టించడం అంటే కష్ట జీవులను మోసం చేయడమే అవుతుంది. కరోనా సమయంలో భవన నిర్మాణ కార్మికుల కోసం కేంద్రం నుంచి వచ్చిన నిధులు కూడా దారి మళ్లించినట్లు తెలిసింది. క్లయిమ్స్ ను తక్షణమే పరిష్కరించి ఆర్థిక లబ్ధిని అందించాలని డిమాండ్ చేస్తున్నాం. జూన్ నెలలో కూడా భవన నిర్మాణ కార్మికులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించినప్పుడు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఉపాధికి దూరమైనా నిధులు ఇవ్వని ప్రభుత్వం తన అవసరాలకు మాత్రం వాటిని వాడుకొంటోంది. తక్షణమే ప్రభుత్వం ఈ తప్పులను సరిదిద్ది భవన నిర్మాణ కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాలి. వారి సంక్షేమ నిధులను మళ్లించే చర్యలను నిలుపుదల చేయాలి. కష్టాన్ని నమ్ముకొనే బతికే ఆ కార్మికులకు నిర్మాణ రంగం కుదుటపడే వరకూ ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

### తక్షణమే వైద్యారోగ్య సిబ్బందికి బకాయిలతోపాటు...

#### ఒక నెల జీతం అడ్వాన్స్ గా ఇవ్వాలి

కరోనా మహమ్మారి రాష్ట్రంలో రోజురోజుకీ విజృంభిస్తున్న క్లిష్ట సమయంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. కోవిడ్-19 విధుల కోసం నియమించుకున్న మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ వైద్యులు, స్టాఫ్ నర్సులతో పాటు ఇతర సిబ్బందికి గత రెండు నెలలకు జీతాలు చెల్లించడం లేదు. కరోనా అంటే ప్రతి ఒక్కరూ భయపడిపోతున్న సమయంలో ఎంతో ధైర్యంగా వృత్తిపట్ల నిబద్ధతతో విధులకు వచ్చినవారికి కనీసం జీతం కూడా ఇవ్వకపోవడం ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. ఎక్కడెక్కడో కరోనా విధులకు వారిని నియమిస్తే ఆ ప్రాంతాల్లో ఇళ్ల అద్దెలు చెల్లించుకొంటూ ఆహార, నిత్యావసరాలకు వారు ఖర్చు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ వ్యయ ప్రయాసలను ఓర్చుకొంటూ ప్రాణాలను సైతం లెక్కించకుండా ఎంతో గుండె ధైర్యంతో విధులు చేపడుతున్నారు. నెలవారీ జీతం చెల్లింపులకూ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పడం లేదు. మా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి ఇప్పటికే ఈ సమస్య చేరింది. కొద్ది నెలల కిందట కోవిడ్ విధుల్లోనే ఉన్న మెడికోలకు స్టైఫండ్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందుల పారేసినప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించాక ఆ మొత్తాలు విడుదల చేశారు. 3 వైద్య సిబ్బందికేదీ గౌరవం ఈ విధుల కోసమే 1170 మంది స్పెషలిస్ట్ వైద్యులను, 1170 మంది మెడికల్ ఆఫీసర్లను, 2వేలమంది నర్సులను, 1200కి పైగా పారా మెడికల్, ఇతర సిబ్బందిని ప్రభుత్వం నియమించుకొంది. అదే విధంగా 1700 మంది ఆరోగ్య కార్యకర్తలకీ జీతాలు అందటం లేదు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా తాత్సారం చేయడాన్ని జనసేన పార్టీ ఖండిస్తుంది. కరోనా విధుల్లో ఉన్న వైద్యులు, ఇతర సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరినే అవలంభిస్తుంది. వారికి గౌరవమర్యాదలు ఇవ్వడం లేదు. తగిన విధంగా పి.పి.ఈ. కిట్లు.. కనీసం గ్లవుజులూ, శానిటైజర్లు, మాస్కులు ఇవ్వడం లేదని వైద్యులు, నర్సులు నిరసనలు తెలుపుతూనే ఉన్నారు. డా.సుధాకర్ ఉదంతం ఇందుకు సంబంధించినదే. తెనాలిలో సిబ్బంది ఇబ్బందిపడుతున్నారు అని తెలియగానే జనసేన వారికి అవసరమైన శానిటైజర్లు, కిట్లు అందచేసింది. నాదెండ్ల పే.హెచ్.సి.లోని వైద్యుడు తమ సమస్యను చెబితే అరెస్ట్ చేయమని కలెక్టర్ ఆదేశించడం ఆశ్చర్యం కలిగించింది. ఇలాంటి చర్యలు వైద్య సిబ్బంది మన్స్టర్యాన్ని దెబ్బ తీస్తాయి. కరోనా విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందికి తక్షణమే బకాయి ఉన్న జీతాలు చెల్లించాలి. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఉన్నత స్థాయి వైద్య అధికారి నుంచి బాట్ సోర్పింగ్ సిబ్బంది వరకూ అందరికీ ఒక నెల జీతం అడ్వాన్స్ గా చెల్లించాలని ప్రభుత్వానికి జనసేన సూచిస్తుంది.

### భవవ విర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు మళ్లించేందుకు ప్రభుత్వానికి ఏ అధికారం ఉంది?

రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులుపడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం వారికి సంబంధించిన సంక్షేమ నిధి నుంచి నిధులను మళ్లిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 22 లక్షల మంది రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులు ఉన్నారు. మొదట ఇసుక కొరత తలెత్తింది. తరువాత కోవిడ్ 19 పరిస్టితులు వచ్చాయి. ఫలితంగా ఉపాధి కరవైంది. ఇలాంటి పరిస్థితుల్లో నిర్మాణ రంగ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దక్కిన సాయం శూన్యం. ఆ కార్మికులను పట్టించుకోలేదు. భవన కార్మికుల బాగోగులను ప్రభుత్వం చూసుకోవాల్సి ఉండగా - అందుకు భిన్నంగా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ నిధులను మళ్లించింది. ఆ నిధి నుంచి రూ. 450 కోట్లు మొత్తాన్ని వై.ఎస్.ఆర్.సి.పి. ప్రభుత్వం తన సొంత అవసరాలకు కోసం మళ్లించింది. కనక్షన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్‌ను కూడా సంప్రదించకుండా 450 కోట్ల రూపాయల నిధులను మళ్లించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏ అధికారం ఉంది. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధం అవుతుంది. కార్మికుల హక్కులను కాలరాయడమే. కార్మిక చట్టాల ఉల్లంఘనే. ఈ అంశంపై వైసిపి ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

### ధర్మ పరిరక్షణకు సంఘీభావం తెలిపిన ముస్లిం సోదరులు

సనాతన ధర్మాన్ని పరిరక్షించుకొంటూ మత సామరస్యాన్ని కాపాడుకొనేందుకు శుక్రవారం సాయంత్రం దీపాలు వెలిగించాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునకు విశేష స్పందన వచ్చింది. ప్రఖ్యాత చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు శ్రీ సి.ఎస్. రంగరాజన్ గారు నేతృత్వంలో దీపోజ్వలన చేశారు. శ్రీ రంగరాజన్ గారికి ట్విటర్ ద్వారా పవన్ కళ్యాణ్ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో ముస్లింలు సంఘీభావం తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో శ్రీ అబ్దుల్ అబు గారు, తెనాలిలో శ్రీ ఇస్మాయిల్ గారు, రైల్వే కోడూరులో శ్రీమతి షేక్ హాలీమా బీ గారు కొవ్వొత్తులు వెలిగించారు. అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లాలో ముస్లింలు అన్ని మతాలకు రక్షణ ఉండాలని కోరుతూ హిందువులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చిన ముస్లింలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సంఘీభావం మన దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు.

### దేవతా విగ్రహాలు, రథాలపై దాడులకు పాల్పడుతున్న అసలు దోషులను అదుపులోకి తీసుకోవాలి

రాష్ట్రంలో వరుసగా హిందూ దేవాలయాల్లోని విగ్రహాలు, రథాలపై దాడులకు తెగబడుతున్నవారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఆ దిశగా వెళ్ళడం లేదు. ఆ దాడులను నిరసించినవారిని అరెస్ట్ చేయడం, గృహ నిర్భందాలు చేయడాన్ని ఖండిస్తున్నాం. నిరసన తెలియచేయడం అనేది ప్రజాస్వామ్యంలో ఉన్న ఒక హక్కు. అందుకు భిన్నంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అంతర్వేదిలో శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి రథం దగ్ధం ఘటన నేపథ్యంలో అక్కడకు వెళ్ళిన హిందూ భక్తులు, సాధువులను, నాయకులను అరెస్టులు చేశారు. వారిని తక్షణమే విడుదల చేయాలని జనసేన డిమాండ్ చేస్తుంది. ఆ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఛలో అమలాపురం అని మా మిత్రపక్షం బీజేపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లోని జనసేన నాయకులను, శ్రేణులను గురువారం రాత్రి నుంచి గృహ నిర్భందంలో ఉంచడం, అదుపులోకి తీసుకోవడం, నోటీసులు జారీ చేయడం చేస్తున్నారు. ఈ తరహా చర్యలు అప్రజాస్వామికం. ఆలయాల విగ్రహాలు, రథాలపై దాడులు చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీస్తున్న దోషులను తక్షణమే అదుపులోకి తీసుకోవాలి.

## జనసైనిక్ పంచ్

**మెంటే సౌజన్య ( జనసేన వీర మహిళ )**

» అంతర్వేది వెళ్ళొద్దు, అంతర్వేది గురించి మాట్లాడొద్దు.. ఇవేమీ నిరంకుశ నిబంధనలు. మా ధర్మం గురించి మేము మాట్లాడకపోతే, జెరూసలేంలో ఉన్న పోప్ మాట్లాడతారా???

» దేవ + ఆదాయ = దేవాదాయ
ధర్మ + ఆదాయ = ధర్మాదాయ
ఈ “ఆదాయం” ఉంటేనే మంత్రైనా, రాజైనా పెత్తనం చేసేది. అది లేకుండా చేస్తే ఒక్కసారి ఆలోచించండి.

» మీ ఇంట్లో వెండి, బంగారు దేవుడి విగ్రహాలు, పూజ సామగ్రి ఉంటే బ్యాంక్ లాకర్లో జాగ్రత్త చేసుకొండి. ఈ రోజు గుడిలో.. రేపు మన ఇంట్లో...

» మీకులాగా చిల్లర కోసం విగ్రహాలు ఎత్తికెళ్లే వ్యక్తిత్వం కాదు ఆయనది, కొడితే పింక్ డైమండ్ ముక్కలై జేబులో పడాలి.

## ఉత్తరాంధ్రలో పర్యావరణాన్ని విఘాతం కలిగిస్తున్న నేతల మైనింగ్ మాఫియా : వన్నెంరెడ్డి సతీష్ కుమార్



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖజిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం రామవరం గ్రామంలో సర్వే నెంబర్ 121లో గనులశాఖ, కేంద్ర పర్యావరణ శాఖ, కాలుష్యనియంత్రణ శాఖ అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాల వల్ల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దోపిడీ జరిగింది. దోపిడీ చేసిన నేతలపై రెవిన్యూ కేసులు లేవు, నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు జరిమానా రూపంలో విజిలెన్స్ ఎంక్వయిరీలో కోట్ల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయం కోల్పోతే, లక్షల్లో వసూలు చేయడం చాలా విడ్డూరంగా ఉంది. ఈ మండలంలో గిడిజాల, దిబ్బడపాలెం, తర్లువాడ, మెట్టమీద పాలెం, సొంట్యం, ఎల్ వి పాలెం, బాకురపాలెం కణమం, వెల్లంకిలో కొండను తవ్వి వేసి పేదల ఇళ్ల పట్టాలు చదును అని చెప్పి నేతలు గ్రావెల్ దోపిడీ చేశారు. పెందుర్తి నియోజకవర్గం పరవాడలోనూ, సబ్బవరం మండలం గొర్లివానిపాలెం, అసకపల్లి, గొట్టేవాడ, అమృతపురంలో వైసీపీ నేతల గ్రావెల్ దోపిడి వలన ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. అనకాపల్లి నియోజవర్గం అనకాపల్లి రూరల్ ఏరియాలో 30కోట్ల పైగా మైనింగ్ దోపిడి జరిగిన ఇప్పటివరకు చర్యలు లేవు. ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల కొండ అనుమతి లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరిగాయి గనుల శాఖ జరిమానా విధించినా మైనింగ్ మాఫియా, స్థానిక ఎమ్మెల్యే ఆగడాలు అరికట్టలేకపోతున్న ప్రభుత్వం గాలి, నీరు, కొండలు, గనులు, ఖనిజాలు, పర్యావరణం రక్షించుకోవడం ప్రజల హక్కు వీటిని రక్షించుకోవడానికి మైనింగ్ మాఫియా ఆగడాలను అరికట్టడానికి జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. రెవిన్యూ శాఖ చూసి చూడనట్లు వ్యవహరించడం గనుల శాఖలో కొంతమంది అధికారులు గనుల మాఫియాకు సహకరించడం దోషులకు కఠినంగా శిక్షలు లేకపోవడం, నేటికీ గనుల మాఫియా యదేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. గ్రావెల్ తవ్వకాలు, మైనింగ్ మాఫియాపై గళం విప్పుతున్న, ప్రజాసంఘాలు, ప్రజలను, సామాజిక కార్యకర్తలను బెదిరించి కేసులు పెట్టడం. గ్రావెల్ తవ్వకాలపై కథనాలు రాస్తున్న విలేకరులపై బెదిరింపులు, దాడులు పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగాన్ని మేము ఖండిస్తున్నాం. అనుమతి ఉన్న అనుమతి లేని అన్ని గనులను విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి ప్రభుత్వ ధనాన్ని జరిమానా రూపంలో వసూలు చేయాలని అని జనసేన డిమాండ్ చేస్తుంది.

## గృహ నిర్బంధం, బలవంతపు అరెస్టులకు నూజివీడు నియోజకవర్గ బీజేపీ, జనసేన



అమలాపురం ( జనస్వరం ) : ఛలో అమలాపురం కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలి వెళుతున్న పార్టీ శ్రేణులను గృహ నిర్బంధం చేయటం, బలవంతపు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించడాన్ని ఖండిస్తూ నూజివీడు నియోజకవర్గ బీజేపీ, జనసేన నాయకులు నిరసన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఉభయ పార్టీల నేతలు అంతర్వేది ఘటనలో అరెస్టు కాబడిన నాయకులను, హిందూ సమాజ సంస్థల ప్రతినిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో అమలాపురం వెళుతున్న బీజేపీ, జనసేన నాయకులు కొల్ల కాంతారావు పాశం నాగబాబు, ఎర్రంశెట్టి రాము, అబ్బూరి రవికిరణ్ లను ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు అడ్డుకుని స్టేషన్ కి తీసుకువెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులు తెలిపారు. నాయకులను బలవంతపు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించడాన్ని అప్రజాస్వామికంగా పేర్కొన్నారు. తక్షణమే అరెస్టు అయిన నాయకులను విడుదలచేయాలని, నిర్బంధ చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

## శ్రీ నరేంద్ర మోడి గారి జన్మదినోత్సవం వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు పోలిశెట్టి చంద్ర శేఖర్




రామచంద్రపురం ( జనస్వరం ) : భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి గారి జన్మదినోత్సవం వేడుకలు రామచంద్రపురం పట్టణములో బిజేపి జనసేన పార్టీ, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ల వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్ర శేఖర్ గారు, అమలాపురం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు, మానేపల్లి అయ్యాజి మేఘాగారు, యాళ్ళదొరబాబు గారు, బిజేపి పట్టణ అధ్యక్షులు కొట్టువాడ హరిబాబు గారు, రొక్కాల సత్తిబాబు గారు, పలివెల రాజుగారు తదితరలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కలసి పోరాడుదామని, ప్రజల సమస్యలు బయటకు తీసి, వాటి సమస్యకు సంయుక్తంగా కలసికట్టుగా పోరాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గ పరిధిలోని సమస్యల మీద జనసైనికులతో చర్చించిన ఇంచార్జ్ భైరవ ప్రసాద్



అనంతపురం ( జనస్వరం ) : కదిరి నియోజకవర్గ పరిధిలోని తనకల్ మండలం కొక్కంటి గ్రామ పంచాయితీ గీతాలవారిపల్లికి సరైన రోడ్డు సదుపాయం లేదని, చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని సమస్యను జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ కు వివరిస్తున్న గ్రామస్తులు, జనసైనికులు దీనికి స్పందిస్తూ మీ గ్రామ రోడ్డు సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని గ్రామస్థులకు తెలియజేయడం జరిగింది. భైరవ ప్రసాద్ గారు మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వస్తోంది అంటే మాకు ఒక పండగలా చేసుకుంటాం అని రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సేవలు చేశామని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటిన ఆముదాలవలస జనసైనికులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆమదాలవలస నియోజకవర్గంలో, పొందూరు మండలంలోని, ఇల్లయ్యగారిపేట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలలో ప్రధానమైనది పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రేపటి తరం యువత, నేటి తరం యువతతో కలిసి కొన్ని మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మోహనరావు మాట్లాడుతూ గ్రీన్ ఛాలంజ్ లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తముగా కొన్ని వందల మొక్కలు నాటటానికి శ్రీకారం చుట్టామని, అందులో భాగంగానే ఈరోజు రేపటి భవిష్యత్ అయినటువంటి యువత సైతం పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా ముందుకి వచ్చి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టటం, ఆయన అడుగుజాడల్లో నడవటం శుభపరిణామం అని తెలిపారు. దే విధంగా ప్రతి ఒక్కరు మీ మీ పరిధిలో మొక్కలు నాటిలని కోరుచున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేడాడ రామ్మోహనరావు, మండల జనసేన నాయకులు చిన్నంనాయుడు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా ? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా ? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా ? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl